పీహెచ్‌సీని డీఎం అండ్ హెచ్‌ఓ సందర్శన

విశాలాంధ్ర-దత్తిరాజేరు : పీహెచ్‌సిలో సిబ్బంది పనితీరు, ఓపి, గర్భిణీల ప్రసవాలు వంటి వాటిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జీవరాణి ఆరా తీశారు. మంగళవారం కోరపుకొత్త వలస పీహెచ్ సిని సందర్శించిన ఆమె పలు రికార్డులను, టీకాలు పరిశీలించి వైద్యాధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పనితీరుపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, ప్రతి ఒక్కరికి నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని వైద్యాధికారు లకు సూచనలు చేశారు. గ్రామాల్లో గర్భిణీలకు ఆశా వర్కర్లు అందుబాటులో ఉండి తగిన మందులను పంపిణీ చేయాలని, రక్తహీనత ఉన్నవారిని గుర్తించాలని, ప్రసవాలపై గర్భిణీలకు భయాందోళనలు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ డివి గిరిబాబు, ల్యాబ్ టెక్నీషియన్ కిషోర్, ఎం పి హెచ్ ఓ మురళి, ఫామ్ సిస్ట్ భరత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ శక్తి ఎస్.ఓ.ఎస్ మొబైల్ యాప్ : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్ ను ప్రతి మహిళ, యువత తన మొబైల్ ఫోనులో డౌన్లోడు చేసుకొని, తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఒక కుటుంబ సభ్యుడు మీకు తోడు ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు పోలీసుల సేవలను సులువుగా పొందేందుకు, వారికి అవసరమైన రక్షణ చట్టాలను, పోలీసు స్టేషను ఫోను నంబర్లు, మొబైల్ యాప్ నుండే ఫిర్యాదు చేసే అవకాశం, నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలీ కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను శక్తి మొబైల్ యాప్లో నిక్షిప్తం చేసి, మొబైల్ యాప్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందన్నారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసుశాఖ నిఘా పెడుతుందన్నారు. ఆపద సమయాల్లో సదరు మహిళలు పోలీసులకు సమాచారంను అందించలేని పరిస్థితుల్లో కూడా ఈ మొబైల్ యాప్ పని చేస్తుందన్నారు. అటువంటి సమయాల్లో కేవలం మొబైల్ ఫోనును గాలిలో షేక్ చేసినా, వారున్న లొకేషను, 10 సెకన్ల ఆడియో, వీడియోలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతాయని, తద్వారా పోలీసులు సకాలంలో స్పందించి, కారకులైన వ్యక్తులపై చర్యలు చేపట్టి, వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. కావున, ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తి యాప్ ను డౌన్లోడు చేసుకొని, రిజిస్ట్రేషను చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థినులు తాము ఆపదలో ఉన్నామని భావిస్తే యాప్లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేయాలన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లులో వేచి ఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, సమీపంలోని పోలీసు స్టేషన్ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. శక్తి బృందాలు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, ఆర్టీసి కాంప్లెక్సులు, రైల్వేస్టేషన్లు, ముఖ్య కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ బృందాలకు ఎస్ఐలు నాయకత్వం వహిస్తున్నారని, శక్తి టీమ్స్ మఫ్టీలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లుగా తెలిపారు.

ప్లాస్టిక్ దుకాణాలపై అధికారుల దాడులు

అధిక మొత్తాలలో జరిమానా విధింపు

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలో వివిధ ప్రాంతాలలో ప్లాస్టిక్ దుకాణాలపై ఆకస్మిక దాడులు చేసిన ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది భారీ ఎత్తున సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకోవడంతో పాటు అధిక మొత్తంలో జరిమానాలను కూడా విధించారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు, సిబ్బంది సంయుక్తంగా 5వ సర్కిల్ పరిధిలోని బొడ్డు కళావతి జంక్షన్, కొత్త అగ్రహారం, గాజులరేగ, పి. డబ్ల్యూ మార్కెట్ తదితర ప్రాంతాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 490 కేజీల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని, జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు తరలించారు. అలాగే అపరాధ రుసుము కింద 49 వేల రూపాయలు మొత్తాన్ని విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, మానవాళి మనుగడకు ఎంతో ప్రమాదకరమని ఎన్నోసార్లు చైతన్యం కలిగిస్తున్నప్పటికీ వ్యాపారుల తీరులో మార్పు రావడంలేదన్నారు. ఇక నుంచి మరింత కఠినంగా వ్యవహరిస్తూ తరచూ విక్రయిస్తున్న ప్లాస్టిక్ వ్యాపారుల పై కేసులు నమోదు చేయడంతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రధాన నినాదమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడం తప్పనిసరి అని అన్నారు. ప్రజలు కూడా మరింత చైతన్యవంతులై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విధానానికి స్వస్తి పలకాలని హితవు పలికారు. ఈ దాడులలో పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు కమీషన్ స్కూల్ ఎడ్యుకేషన్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఈ దరఖాస్తులను ఈనెల17నుండి మే22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించ బడినని తెలిపారు.దరఖాస్తులు ఏదైనా మీసేవ లేదా ఇంటర్నెట్ సెంటర్లో దరఖాస్తు చేసుకొని ఆ ప్రింటు కాపీని ఆధార్ కార్డు జిరాక్స్ స్టడీ సర్టిఫికెట్ జత చేసి పాఠశాలకు అందించాలన్నారు. ఆన్లైన్ చేసుకునే విధానం : https: //apms.apcfss.in లేదా www.cse.gov.inలో దరఖాస్తు చేసుకోవా లన్నారు. విద్యార్థులు సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వంచే గుర్తింపు పొందిన పాఠశాలల్లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పైన తెలిపిన అర్హతలను పరిశీలించి సంతృప్తి చెందిన తరువాత ఈనెల 17 నుండి మే 22 వరకు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు ఉపయోగించి గేట్వే ద్వారా దరఖాస్తుల రుసుమ చెల్లించిన తర్వాత ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఓసి, బిసి,ఈ డబ్ల్యూ ఎస్, విద్యార్థులకు రూ. 200లు ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రూ.150లు ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. విద్యార్థులు10వ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వబడునని,ఇతర వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను లేదా మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు సంప్రదించాలని ఆయన తెలిపారు.

పలు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో పెసలు, మినుములు కొనుగోలు కేంద్రాలను జామి మండలంలోని విజినిగిరి రైతు భరోసా కేంద్రం నందు, గంట్యాడ మండలంలోని గంట్యాడ్ రైతు భరోసా కేంద్రంలో ఎ.పి. మార్క్ ఫెడ్ - నాఫెడ్ వారిచే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తెలిపారు. అదేవిధంగా బొబ్బిలి, గజపతినగరం, సంతకవిటి మండలాల్లో కుడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని మార్క్ ఫెడ్ చెప్పారు. పెసలు, మినుములు పండించిన రైతులు ఆయా సంబంధిత రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను సీఎం యాప్ లో నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు నాణ్యతా ప్రమాణాలను అనుసరించి పెసలు, మినుములు పూర్తిగా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రం వద్దకు తెచ్చి ఇచ్చిన యెడల రైతులు కనీస మద్దతు ధరను (పెసలు 1 క్వింటా - రూ. 8682, మినుములు 1 క్వింటా -రూ.7400/-) పొందవలసినదిగా మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పేర్కొన్నారు.

విద్యుదాఘాతానికి యువకుడు మృతి

విశాలాంధ్ర-బాడంగి : విద్యుత్ ఘాతానికి యువకుడు మృతిచెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు అందించిన వివరాలు మేరకు వేపాడ మండలం డబ్బా రాజు పేట గ్రామానికి చెందిన రామ్ కుమార్ 25 విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందినట్లు ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. మండలం బొత్సవాన్ని వలస గ్రామంలో చెరుకు గానుగ వద్దకు ఆయన పని మీద వచ్చాడు. వ్యాన్ లో ఉన్న సామాన్లు తీస్తూ ఉండగా వ్యాన్. పైన ఉన హై వోల్టేజ్ విద్యుత్ వైర్లు తగిలి సొకు గురయ్యాడు. వెను వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అప్పటికి మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అరకు కాఫీ ఉత్పత్తుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాజాం ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం : అమరావతి ఏపీ అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్సీలు, మంత్రులతో శాసనసభ స్పీకర్, శాసన మండలి చైర్మన్, సీఎం, డిప్యూటీ సీఎం, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే తో పాటు ఎమ్మెల్యేలు గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రారంభించారు. ఈ స్టాల్‌లో ఉంచిన పలు అరకు కాఫీ ఉత్పత్తులను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు,రాజాం నియోజక వర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పరిశీలించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కాఫీ ఉత్పత్తుల్లో గిరిజన రైతులు పండించే అరకు కాఫీకి ఇప్పటికే అంతర్జాతీయ గుర్తింపు పొందిందన్నారు. ప్రతీ గ్రామం, మేజర్ పంచాయతీలో కాఫీ కేంద్రాలను విస్తరించి,మహిళలు నాయకత్వం వహించే విధంగా ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ ప్రజలు సకాలంలో మున్సిపల్ కి చెల్లించవలసిన అన్ని రకాల పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ కమీషనర్ ఎల్.రామలక్ష్మి పిలుపు నిచ్చారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో ఇంటి పన్నులు మరియు కుళాయి పన్నుల వసూళ్లలో భాగంగా కోరాడ వీధి సచివాలయ పరిధిలో జరుగుతున్న పన్నుల వసూళ్ళలో పాల్గొని రూ. 60 వేల రూపాయలు వసూలు చేశారు .ఎలక్ట్రికల్ ఆఫీస్ వెనుక మరియు రాజమహల్ ఏరియాలో సుదీర్ఘకాలంగా బకాయి ఉన్న ఖాళీ స్థలములలో మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది. సురేష్ బాబు ,నాగరాజు లు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు .మొండి బకాయి దారులపై పురపాలక సంఘ చట్టం అనుసరించి చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి కోట్ల రఘు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలో కొవ్వాడ గ్రామంలో స్వయంభుగా వెలసి ఆదరణకు నోచుకోని పురాతన శివలింగాన్ని గుర్తించారు. గ్రామ ప్రజలు సర్పంచ్ కోట్ల రఘు ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించటానికి పెద్దలతో కలిసి కమిటీని ఏర్పాటు చేశారు ,గ్రామానికి ప్రథమ పౌరుడిగా మంచి పనికి ముందు ఉండాలని తన వంతుగా సర్పంచ్ కోట్ల రఘు లక్ష రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివాలయానికి నిర్మాణానికి యిటువంటి అవసరమైన తను ముందు ఉంటానని, అందరి సహకారంతో అద్భుతమైన ఆలయాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు.

నాటుసారాతో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు : ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఎస్సై

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కృష్ణారాయుడిపేట గ్రామ సమీపంలో ఎక్సైజ్ నేరాలు నియంత్రించేందుకు తనిఖీలు నిర్వహించగా ఐదు లీటర్ల నాటు సారాతో వ్యక్తి పట్టుబడగా కేసు నమోదు చేయడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్సై వి.ఎన్.రాజు తెలిపారు. కాగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు నాటుసారా నియంత్రించేందుకు కృష్ణారాయిపేట గ్రామ శివారులో మాటు కాయగా వావిలపాడు గ్రామానికి చెందిన వెల్లంకి దేముడు 5లీటర్ల నాటు సారాతో పట్టుబడ్డాడన్నారు. ఈ మేరకు ఆ వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదుచేసి జ్యుడీషియల్ రిమాండ్‌కి తరలించడం జరిగిందన్నారు.ఈ దాడిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది హెచ్సీలు, టివిపిఎస్. ప్రసాద్, పి.వీర్రాజు, రమేషులతోపాటు సచివాలయ సిబ్బంది టీ.వెంకటేష్‌లు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: తహసిల్దార్ కార్యాలయంలో ఈ యాడాది వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండుటవలన చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ డి ఎం జి ఎన్ ప్రసాదరావు తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యా లయంలో విలేకరులతో మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయం వివిధ రకాల పనుల మీద వచ్చు ప్రజానీకానికి దాహం తీర్చేందుకు మట్టికుండను ఏర్పాటు చేసి త్రాగునీరు పోసి ప్రతిరోజు ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వేసవికాలం ఉన్నంతవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి టి రమేష్, ఎమ్. ఆర్ ఐ సన్యాసిరావు, నర్సంపేట సర్పంచ్ గొర్లె చల్లనాయుడు, రేగ మాజీ సర్పంచ్ రావాడ ఈశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం : మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం తహ సిల్దార్ హేమంత్ కుమార్ చలివేంద్రహేర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్



మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన ప్రజలను దృష్టిలో పెట్టుకొని మార్చి మొదటి వారంలోనే తీవ్రమైన అండలతో వడగాలిపులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దాహం తీర్చేందుకు రెవెన్యూ కార్యాలయంలో సర్వేంద్ర కేంద్రం పెట్టడం జరిగిందని కలిసిన విలేకరులతో ఒక ప్రకటనలో తాసిల్దార్ తెలిపారు తనతోపాటు తాసిల్దార్ సత్యనారాయణ మరి సర్వే కింద సిబ్బంది పాల్గొన్నారు.

జూడో విజేతలను జేసీ సేతు మాధవన్ అభినందన

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : జూడో పోటీల్లో విజేతలుగా నిలిచిన నెల్లిమర్ల కెజిబివి కి చెందిన విద్యార్థినులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్

తమ ఛాంబర్లో మంగళవారం అభినందించారు. ఈ నెల 9న స్థానిక విజ్జీ స్టేడియంలో జూడో ఎంపికలు జరిగాయి. ఈ పోటీల్లో నెల్లిమర్ల కెజిబివికి చెందిన 8 మంది విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు 15,16 తేదీల్లో విజయవాడ ఐజీఎంసి స్టేడియంలో జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. వీరిలో జిల్లాకు చెందిన వై.అనూష 52 కిలోల విభాగంలో రెండో స్థానంలో, పి.జ్యోత్స్నారాణి తృతీయ స్థానంలో నిలిచారు. బి.భార్గవి 63 కిలోల విభాగంలో రెండో స్థానంలో నిలిచారు. అలాగే 70కిలోల విభాగంలో పి.సత్య కూడా ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా వై.అనూష జాతీయ పోటీలకు సైతం ఎంపికయ్యింది. వీరిని జెసి సేతుమాధవన్ అభినందించి, మరిన్ని విజయాలను సాధించి జిల్లాకు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు, ఏపిసి డాక్టర్ ఎ.రామారావు, జిసిడిఓ మాలతి, నెల్లిమర్ల కెజిబివి ప్రిన్సిపాల్ బి.ఉమ, పిడి ఎస్.రమ తదిరులు పాల్గొన్నారు.

పాఠశాలల ఎంఈఓలు సందర్శన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని నీలకంఠ రాజపురం, గుడివాడ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారులు ఎన్.నాగభూషణరావు, పి.బాలభాస్కరరావులు మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు తరగతి గదులు, టాయిలెట్స్, వంటగది, డ్రింకింగ్ వాటర్ సిస్టమ్, కిచెన్ గార్డెన్ మొదలగునవి పరిశీలించారు. అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, చదివించడం, చతుర్విధ ప్రక్రియలు చేయించడం, టేబుల్స్ చదివించడం, వర్క్ బుక్స్ పరిశీలించి సంతృప్తం వ్యక్తం చేశారు.

పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలంటూ జనసేన నేతల విజ్ఞప్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటం పక్కనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డాక్టర్.బి.ఆర్ అంబేడ్కర్‌కి జనసేన నేతలు పాలవలస యశస్వి, గురాన అయ్యలు విజ్ఞప్తి చేయడం జరిగింది. అనంతరం పలు కార్యాలయాల్లో పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

23న జరిగే అక్షరాస్యత పరీక్షకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ నెల 23వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రాథమిక అక్షరాస్యతా పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, వయోజన విద్య డిడి ఎ.సోమేశ్వరరావు కోరారు. స్థానిక డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డిడి సోమేశ్వరరావు మాట్లాడుతూ, ఉల్లాస్-నవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ (ఎఫ్ఎల్ఎన్ఏటి) నిర్వహిస్తున్నామని అన్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు మధ్య లబ్దిదారులు వారికి వీలైన సమయంలో 3 గంటల పాటు నిర్వహిస్తారని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా, నిరక్షరాస్యులను ఎంపిక చేసి, వారికి స్వయం సహాక సంఘ సభ్యులచేత అక్షరాలను, చదవడం, రాయడం, లెక్కలను నేర్పించడం జరిగిందని, వారు ఏమాత్రం పురోగతి సాధించారో తెలుసుకొనేందుకు ఈ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, లేదా వారికి అనువైన స్థలాల్లో పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరీక్షకు హాజరై ఉత్తీర్ణత సాధించి, జాతీయ సార్వత్రిక విద్యాసంస్థ ద్వారా అధికారిక ధృవీకరణ పత్రాలను పొందాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పిడి జి.ప్రసన్న, వయోజనవిద్య ఏఓ సిహెచ్ఆర్ సి ధనలక్ష్మి , సిడిపిఓలు, వెలుగు ఏపిఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మొండి బకాయిల వసూళ్లకు రంగంలోకి దిగిన కమిషనర్

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలో కమిషనర్ పల్లి నల్లనయ్య ఓవైపు, సహాయ కమిషనర్ కే.అప్పలరాజు బృందం మరోవైపు దీర్ఘకాల మొండిబకాయలను వసూలు చేసేందుకు రంగంలోకి దిగారు. కమిషనర్ పల్లి నల్లనయ్య బకాయిలను రాబట్టేందుకు తనదైన శైలిలో వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రెవెన్యూ వసూలు లక్ష్యాలను అధిగమించేందుకు ఆయన శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక సిబ్బందిని పన్ను వసూలుకై నియమించారు. దీంతో నగర వ్యాప్తంగా పన్ను వసూళ్ళకు గత నెల రోజులుగా ఆయా బృంద సభ్యులు కృషి చేస్తున్నారు. సహాయ కమిషనర్ కే అప్పలరాజు సచివాలయాల వద్దకు వెళ్లి ఆయా ప్రాంతాలలో పన్ను వసూలు తీరును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. వసూలు శాతం తక్కువగా ఉన్న అడ్మిన్ కార్యదర్శుల తీరు పై మందలిస్తున్నారు. ఆస్తి పన్ను చెల్లించని గృహస్థుల కుళాయిలను తొలగిస్తున్నారు. అదే విధంగా పన్ను చెల్లించని దుకాణాలను మూసి వేయిస్తున్నారు. దీంతో పన్ను వసూలు వేగవంతం అవుతున్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ మాఫీ లేనందున ప్రతి ఒక్కరు పన్నులను చెల్లించాల్సిందేనని అన్నారు. ప్రజలు చెల్లించిన పన్నుల ద్వారానే నగరంలో అభివృద్ధి పనులు చేపట్టే ఆస్కారం ఉంటుందన్నారు.

కనులపండువగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస - కే.కోటపాడు రోడ్డులో గల శ్రీ గోవిందమాంబ మహాదేవి సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర విశ్వశాంతి కళ్యాణ మహొత్సవ వేడుకలు కొత్తవలస మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సంఘం ఆధ్వర్యంలో కనులపండువగా జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ విశ్వశాంతి కల్యాణం విజయనగరం వాస్తవ్యులు లక్కోజు ఓంకార్ ఆచార్య సిద్ధాంతిచే ఉదయం 10:15 నిమిషాలకు స్వాతి నక్షత్రయత వృషభ లగ్న శుభపుష్కరాంశంలో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం, పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కొత్తవలస మేజరు పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, మాజీ ఎంపీపీ గొరపల్లి శివ, టీడీపి సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, లెంక శ్రీను, నక్కరాజు రాము కొత్తవలస మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రూ.9లక్షల 1వేయికి కొత్తవలస రోజువారి మార్కెట్ ఆశీల్ల వేలం

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మేజరు పంచాయితీ రోజువారి మార్కెట్ ఆశీల్ల వసూలుకు గానూ మంగళవారం పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, ఈఓపీఆర్డీ శ్రీదేవి, ఈఓ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో రూ.9లక్షల1వేయికి బొడ్డు రమణమ్మ దక్కించుకున్నారు. మొత్తం ఏడుగురు సాల్వేన్స్ లతోపాటూ, ఒక్కొక్కరూ లక్ష చొప్పున ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన్నారు. ముందుగా సర్కారువారి పాట రూ.17లక్షల నుంచి ప్రారంభించిన పాట పాటదారుల నుంచి ఏవిధమైన స్పందన లేకపోవడం, మార్కెట్ పరిస్థితి దృష్ట్యా రూ.6.50లక్షల వరకూ పంచాయితీ వారు తగ్గించుకొచ్చారు. అక్కడ్నుంచీ పాటదారుల పోటీ ప్రారంభమయ్యింది. చివరికి ప్రభుత్వం నిర్ణయించిన ధరను దాటి రూ.9లక్షల1వెయ్యికి పాటను బొడ్డు రమణమ్మ దక్కించుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ లు కృష్ణ, శ్రీను, ఉప సర్పంచ్ పెనగంటి చెల్లయ్య, మాజీ సర్పంచ్ గొరపల్లి రాము, వార్డు సభ్యులు చిటికిరెడ్డి నరేంద్ర, గొర్లి రామణబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేఖా నెం. 91/2025 తే.15.03.2025 ది గ్రామ పంచాయితీ కార్యాలయం, జామి.

టెండరు కం వేలం ప్రకటన

విజయనగరం జిల్లా జామి మండలం జామి గ్రామ పంచాయితీకి చెందిన ఈ దిగువ వివరించిన వాటికి **2025-26** సంవత్సరమునకు గుత్తకిచ్చుటకు 1వ షెడ్యూల్ **తే 21.03.2025 ది** ఉదయం **11.00** గంటలకు శ్రీ విస్తరణ అధికారి(పి.ఆర్ & ఆర్.డి) జామి వారి సమక్షములో శ్రీమతి చిప్పాడ లక్ష్మి సర్పంచ్ వారి అధ్యక్షతన ఈ దిగువ సంతకము చేసినూరిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం కం టెండరు పద్ధతిలో వేయబడును. వీటిలో ఏది హెచ్చు మొత్తంలో ఉన్నదో సదరు ఆసామిని హెచ్చు దారునిగా పంచాయితీ వారు సూచించబడును. 2వ షెడ్యూల్ **తే 21.03.2025 ది** మధ్యాహ్నం **2** గంటల నుండి **4** గంటల వరకు టెండరు పద్ధతిలో వేయబడును. టెండరు పద్ధతిలో ఏది తక్కువ వేసితిరో వారికి పంచాయితీ వారు సూచించబడును. షరతులు మరియు ఇతర వివరములు కొరకు కార్యాలయ పని చేయు వేళలో స్వయంగా వచ్చి అడిగి తెలిసుకోవలెను. ఏకారణం చూపకనే బహిరంగ వేలములు, టెండర్లు వాయిదా వేయుటకు రద్దు పరచుటకు ఈ క్రింది సంతకం దారునికి పూర్తి అధికారము కలదు. వేలం కం టెండరు అమలులో ఉన్న ప్రస్తుత ప్రభుత్వ నిబంధనలకు లోబడి జరుపబడును.

షెడ్యూల్-1

బహిరంగ వేలం కం టెండరు తే 21.03.2025 ది శుక్రవారం ఉదయం 11.00 గంటలనుండి నిర్వహించబడును.

వ.నెం	పాట వివరము	సంవత్సరము	చెల్లించవలసిన ధరావత్తు రూ.లలో
1	రోజువారీ మార్కెట్	2025-26	50,000/-

టెండరు షెడ్యూలు-2

టెండర్లు తే 21.03.2025 ది శుక్రవారం మధ్యాహ్నం 2గంటలనుండి 4 గంటల వరకు టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 4.30 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరవబడును.

వ.నెం	టెండరు వివరము	సంవత్సరము	చెల్లించవలసిన ధరావత్తు రూ.లలో
1	కాంట్రాక్టు పారిశుధ్య సిబ్బంది 6మందిని సప్లయిచేయుటకు	2025-26	5,000/-
2	కాంట్రాక్టు RWS పంపు ఆపరేటర్స్ 3 మందిని (ప్లంబరుతో సహా) సప్లయిచేయుటకు	2025-26	5,000/-
3	కాంట్రాక్టు ఎలక్ట్రీషియన్స్ మరియు సహాయకులు 2 మందిని సప్లయిచేయుటకు	2025-26	5,000/-
4	ప్రజారోగ్య వాహనములకు కాంట్రాక్టు డ్రైవర్స్ లైసెన్సుకలిగిన 2 సప్లయిచేయుటకు	2025-26	5,000/ -
5	స్టేషనరీ బుక్స్ మరియు ఫారములు	2025-26	5,000/-
6	కరంటు సామగ్రి సప్లయ్ చేయుటకు	2025-26	5,000/-
7	PWS సామగ్రి సప్లయ్ చేయుటకు	2025-26	5,000/-
8	పారిశుధ్య సామగ్రి సప్లయ్ చేయుటకు	2025-26	5,000/-

సూచిక: రోజువారీమార్కెట్ వేలంపాటలో పాల్గొన్న దలచినవారు పంచాయితీ కార్యాలయం జామి వారి నుండి తాజాగా జారీచేయబడిన మోతుబరి ధృవపత్రం రూ.**50,000/-**లు విలువ గల సాల్వెన్సీ మరియు ఇ.సి.లతో హాజరు కావలెను. ఈ పంచాయితీకి బకాయిపడిన బకాయిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాటలో పాల్గొనుటకు అనర్హులు. ప్రజారోగ్య వాహనముకు డ్రైవర్స్ లకు తప్పనిసరిగా నాలుగు చక్రములు లైసెన్సు కలిగియుండవలెను.

సం/- చిప్పాడ లక్ష్మి, సర్పంచ్, గ్రామ పంచాయితీ, జామి

సం/- ఎస్. రమణారావు, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, జామి

అంబేద్కర్ ఆలోచన విధానం ఈ దేశానికి అవసరం : భానుమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అంబేద్కర్ ప్రజ్ఞా దివస్69 వ కార్యక్రమం స్థానిక కంటోన్మెంట్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భానుమూర్తి మాట్లాడుతూ 1956 మార్చి 18న ఆగ్రాలో డాక్టర్ అంబేద్కర్ సుదీర్ఘ ప్రసంగంలో ఎస్సీ ఎస్టీలు భవిష్యత్తులో ఎదుర్కొనే ప్రమాదాన్ని గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. అందుకే ప్రతిఒక్కరూ విద్యావంతులకు కావాలని బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పట్నాన పైడిరాజు, వేమల వంశీ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిలా... అనుమానితులా..?

పాఠశాలలో అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణ పరిధిలోని ఆర్డీవో కార్యాలయానికి సమీపంలో గల రామాంజనేయ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదం ఆకతాయిల పనా.. లేదా ఎవరైనా కావాలని ఈ పాపపు పనికి పాల్పడ్డారా అన్న అనుమానాలపై స్థానికంగా పలు కథనాలు వినిపిస్తున్నాయి. పాఠశాల గది తలుపులు కిటికీల రెక్కల మరీ ధ్వంసం చేసి గదిలోకి చొరబడి నిప్పు అంటించవలసిన పరిస్థితి ఎవరికి ఉంటుంది అనే అంశంపై పోలీసులు ఉపాధ్యాయులు తలలు పీక్కుంటున్నారు. ఊరికి చివర్లో నిర్మానుష్య ప్రదేశంలో ఈ పాఠశాల ఉండడంతో ఆకతాయిలకు వారి విన్యాసాలకు ఈ ప్రాంతం అడ్డాగా మారింది. ఈ నేపథ్యంలో రోజు చాలామంది ఈ ప్రాంతాన్ని వారు సరదాల కోసం వాడుకోవడం సహజమే అయినప్పటికీ తాజాగా పాఠశాల భవనంలో అగ్నిప్రమాదం జరగడంతో ఈ ప్రమాదానికి కారకులు ఎవరు అంటూ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాఠశాలలో 127 మంది విద్యార్థులు ఉండగా వారికి సుమారు ఏడుగురు ఉపాధ్యాయులు విద్యా బోధనలు అందజేస్తున్నారు. ప్రమాదం సంభవించిన తర్వాత విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య ఏదైనా విభేదాలు ఉన్నాయా, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మధ్య ఏదైనా మనస్పర్థలు ఉన్నాయా అనే అంశం పైన కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. పాఠశాల గది తలుపులు విరగగొట్టి మరి లోపలికి చొరబడ్డ దుండగులు దొంగలే అయితే లోపల గల వస్తువులను అపహరించుకుపోవాలి గాని వాటిని ఎందుకు తగలబెడతారంటూ పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గడిచిన విద్యా కమిటీ ఎన్నికలలో పాఠశాల విద్యా కమిటీ మార్పు జరగడంతో పాటు అప్పటివరకు మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తున్న ఇంప్లిమెంట్ కమిటీ లో కూడా మార్పులు జరిగినట్లు తెలుస్తుంది. మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించే పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఏర్పాటు చేసిన తర్వాత పాఠశాల నిర్వాహకులకు కమిటీకి మధ్య విభేదాలు తలెత్తినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చీపురుపల్లి మండలం లో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా పాఠశాల భవనంలో అగ్నిప్రమాదం సంభవించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహసంగా కక్షలు కార్పన్యాలు ఉంటే ఇల్లు లేదా గడ్డివాములు లేదా పంట పొలాలను తగలబెట్టుకోవడం చూస్తూ ఉంటాం వింటూ ఉంటాం.. కానీ దీనికి భిన్నంగా పాఠశాలలోని స్కూలు రికార్డులను ధ్వంసం చేయడం, స్కూలు సామాగ్రిని అగ్నికి ఆహుతి చేయడం వంటి సంఘటన స్థానికంగా పలు అనుమానాలకు తావి స్తుంది.. ప్రమాదం జరిగిన స్థలంలో మద్యం సీసాలతో పాటు కాల్చి పారేసిన సిగరెట్ పీకలు కూడా పోలీసులకు లభ్యం కావడంతో వాటి నుంచి క్లూస్ టీం ఆధారాలను సేకరించే ప్రయత్నంలో కేసు దర్యాప్తు మమ్మరంగా కొనసాగుతుంది. ఈ ప్రమాదంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన నిత్యవసర సరుకులు కూడా అగ్నికి ఆహుతి కావడం గమనార్హం.. దొంగలు లేదా ఆకతాయిల పని అయితే పాఠశాల లైబ్రరీలో పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం బియ్యం పప్పులు, ఉప్పులు నూనెలు ఎందుకు తగలబెడతారు అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, దొంగల పనే అయితే విలువైన వస్తువులను దొంగలించికి పోతారు తప్ప పాఠశాలకు నిప్పు పెట్టరంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల అగ్నిప్రమాదం వెనుక ఇతరత్న కారణాలు ఏమైనా ఉన్నాయా ఆ దిశగా పోలీసులు దర్యాప్తు జరిపితే నిందితులు బయటపడతారంటూ పలువురు సూచిస్తున్నారు, పాఠశాల ఉన్న పరిధి గరివిడి పోలీస్ స్టేషన్ కి రాగా, పాఠశాలకు సంబంధించిన విద్యాశాఖ విధులు అన్ని చీపురుపల్లి మండల విద్యాశాఖ నుండి నిర్వహిస్తుంటారు, వాస్తవానికి ఆ పాఠశాల చీపురుపల్లి పట్టణ పరిధిలోని రామాంజనేయ కాలనీలో ఉండేది, అక్కడ నుండి గతంలో అధికారులు కొండ ప్రాంతానికి తరలించారు., ప్రస్తుతం ఆ పాఠశాలలో సుమారు 127 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తుండగా, 7 గురు ఉపాధ్యాయులు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు, పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య ఏమైనా విభేదాలు ఉన్నాయా, లేదా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మధ్య ఏమైనా విభేదాలు ఉన్నాయా, ఈ దశలో కూడా అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉందంటూ పలువురు సూచిస్తున్నారు, ఈ సంఘటన పైన మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు, విజయ్ కుమార్ లు మంగళవారం నాడు పాఠశాలల సందర్శించి ఉపాధ్యాయులతో చర్చించారు. ఇదిలా ఉండగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది గోపి గరివిడి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన పైన హెచ్ఎం గోపి మాట్లాడుతూ సంఘటన ఎలా జరిగిందో తనకే అర్థం కావడం లేదు అన్నారు. ఆకతాయిలు వదిలి వెళ్ళేసిన సిగరెట్ పీకల కారణంగా ప్రమాదం సంభవించి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. పాఠశాలలో తమకు ఎవరితోని విభేదాలు లేవని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఆంజనేయస్వామి వార్షికోత్సవానికి భక్తుల తాకిడి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : పట్టణంలోని మయూరి జంక్షన్ వద్ద గల నాగోజీపేట సంపత్ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారి ఆలయ 14వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు వెలవలపల్లి కృష్ణ గాయత్రి శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి ప్రారంభమైన పూజా కార్యక్రమాలలో భాగంగా శ్రీ విఘ్నేశ్వర, సీతారామ విశిష్ట పూజ, కలశాలతో పాలాభిషేకం, స్వామివారి విగ్రహ స్థాపకుడు విసరపు శేఖర్ నిర్వహించారు. అనంతరం తమలపాకులు అరటిపళ్లతో అర్చన, రుద్రాభిషేకం, సీతారామ లక్ష్మణ మూర్తుల పూజ, శ్రీ సంపత్ ఆంజనేయ స్వామి వారి హోమం, తదితర కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఉత్సవ నిర్వాహకుడు, స్వామి వారి విగ్రహ స్థాపకుడు ఇశరపు శేఖర్ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం నాగోజీపేట యువత సహకారంతో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 5వేల మంది భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ ధన్వంతరి నారాయణ హోమం కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సర్వ రోగాలను హరించే శ్రీ ధన్వంతరి హోమం మొట్టమొదటిసారిగా విజయ నగరంలో ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్ట్ చైర్మన్ బొద్దు వెంకటేశ్వర ప్రసాద్ (పండు)తెలిపారు. మంగళవారం గ్రూప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బొద్దు పండు మాట్లా డుతూ లోకకళ్యాణార్థం విశ్వశాంతి కోసం హోమం నిర్వ హిస్తున్నట్లు, శ్రీ ధన్వంతరి హోమంలో పాల్గొనడం వలన సమస్త రోగనివారణ కలిగి, ప్రజలు ఆరోగ్యంతో జీవిస్తారని అన్నారు. మార్చి 27 వ తేదీ గురువారం కొత్తపేట శ్రీమన్నార్ రాజగోపాల స్వామి వారి దేవాలయం వద్ద హోమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 60మంది రుత్వికులు, 162 మంది దంపతులు సమక్షంలో హోమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సురేష్, రమేష్, గోపాల్, జగదీశ్, కొప్పరపు కృష్ణ, రవ్వా వెంకటేశ్వరావు, నారాయణం లక్షణరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి కరుణ ప్రజలందరిపైన ఉండాలి

వైస్సార్ పార్టీ జిల్లా ప్రచారం విభాగం అధ్యక్షులు వలిరెడ్డి

విశాలాంధ్ర-చీపురుపల్లి : సంతాన లక్ష్మి అమ్మవారి కరుణ ప్రజలందరు పైన ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు కొలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. చీపురుపల్లి పట్టణం నడిబొడ్డున వెలిసియున్న చల్లని దయగల తల్లి శ్రీ శ్రీ శ్రీ శీతలాదేవి (సంతాన లక్ష్మి) అమ్మవారి 41వ జాతర సందర్భంగా నిర్వాహకులు ఆహ్వానం మేరకు అమ్మవారిని మంగళవారం నాడు ఆయన దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు జుజ్జురు వర్మ, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, మహంతి మురళి, పొడిమిటీవలస గణేష్, దబ్బాడ ఆనంద్, వెంకీ, గణపతి తదితరులు పాల్గొన్నారు. అమ్మవారికి ఆలయ అర్చకులుతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ కమిటీ వారు కండువా వేసి సత్కరించారు, అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం అందజేశారు.

జిఎమ్ఆర్ఐటిలో మెగా రక్తదాన శిబిరం

సుమారు 403 యూనిట్ల రక్తదానం

విశాలాంధ్ర-రాజాం : రాజాం జి.ఎమ్.ఆర్.ఐ.టి., ఎన్.ఎస్.ఎస్. యూనిట్, యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం, విజయనగరం జిల్లా శాఖల, రాజాం రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ సహకారంతో మంగళవారం మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. మంగళవారం క్యాంపస్‌లో లాంఛనంగా ప్రారంభించిన ఈ మెగా రక్త దాన శిబిరంలో శిబిరంలో సుమారు 403 మంది విద్యార్థులు, సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జి. ఎమ్.ఆర్. వి.ఎఫ్. డైరెక్టర్ ఎడ్యుకేషన్ డాక్టర్ జె.గిరీష్, ప్రిన్సిపాల్ డా. సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి.ప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడానికి ముందుకు రావాలని, రక్త దానం చేయడం తమ వంతు భాద్యతగా ప్రతిఒక్కరూ భావించాలన్నారు. ఒక యూనిట్ రక్త దానంతో ముగ్గురి ప్రాణాలను కాపడవచ్చునన్నారు. అత్యవసర రక్తం అవసరం వున్న రాజాం పరిసర ప్రాంతాల వారికి ప్రతి రోజూ తమ విద్యార్థులు రక్తదానం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమం తమ కళాశాల లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, శ్రీకాకుళం మరియు విజయనగరం ఉమ్మడి జిల్లా లో అత్యధికముగా రక్తదానం చేస్తున్నది తమ విద్యార్థులేనని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులను, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో రక్తదానం కొరకు ప్రేరేపిస్తున్న కళాశాల మేనేజ్మెంట్ను, వివిధ విభాగాధిపతులను ఇండియన్ రెడ్ క్రాస్ రాజాం బ్రాంచ్ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిఎమ్ఆర్ఐటి విద్యార్థులు, సిబ్బంది అధిక సంఖ్యలో రక్త దానం చేస్తున్నారని ఈ సందర్భంగా దాతలను, కళాశాల మనేజ్మెంట్ ను అభినందించారు.ఇంత పెద్ద రక్త దాన శిబిరాన్ని తమ రాజాం శాఖలో నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.వి.ఎస్. ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరంలో అసోసియేట్ డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డా. వి. రాంబాబు, ఫీజికల్ డైరెక్టర్ డా.బిహెచ్. అరుణ్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు సత్యనారాయణ, రమణ, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్స్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ తమ సేవలను అందించారు.

శత శాతం పన్నులు వసూలు చేయాలి

ప్లానింగ్ కార్యదర్శులకు కమిషనర్ ఆదేశం

విశాలాంధ్ర-విజయనగరం : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రకటన పన్నులు, ఆక్రమణ పన్నులు శతశాతం వసూలు చేయాలని, అలాగే బిపిఎస్, ఎల్ఆర్ఎస్, దరఖాస్తుల పరిష్కారానికి ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున తక్షణం వాటిని క్లియర్ చేయాలని ప్లానింగ్ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈమేరకు మంగళవారం కార్యాలయంలో సంబంధిత కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు సచివాలయాల వారీగా వసూలు చేసిన మొత్తాలను అడిగి తెలుసుకున్నారు. మార్చి 31వ తేదీ ఆర్థిక సంవత్సరం ముగింపు లోగా అన్ని పన్నులను వసూలు చేసి లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ బిపిఎస్ ప్రక్షాళనలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అసిస్టెంట్ సిటీ ప్లానర్లకు వివరించి పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏసీపీలు హరిబాబు, రమణమూర్తి, టిపిఎస్ అనిత తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణపై దృష్టి సారించండి : జీఆర్పీ డిఎస్పి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గంజాయి అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని జీఆర్పి డిఎస్పి పి. రామచంద్రరావు ఆదేశించారు. విజయనగరం జీఆర్పి పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం రైల్వే స్టేషన్ పరిధిలో జరుగు నేరాలను అరికట్టడానికి, ప్రయాణికుల భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి జీఆర్పి సిబ్బందికి పలు సూచనలు చేశామన్నారు ముఖ్యంగా గంజాయి రవాణాను అరికట్టడానికి,రైలులో దొంగతనాలను నియంత్రించేందుకు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. పాత నేరస్తులు, ప్రస్తుత నేరస్థులపై ప్రత్యేకమైన నిఘా ఉంచి నేర నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఆర్పి సిఐ రవికుమార్,ఎస్సై బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా సిపిఎం నిరసన

విశాలాంధ్ర-కొత్తవలస : సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులోభాగంగా పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా కొత్తవలస అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు మాట్లాడుతూ ఏనాడో 2014 నుండి నేటికీ వాడుతున్నటువంటి విద్యుత్తుకి ఆనాటి నుండి ఈరోజు వరకు ప్రజలంతా వాడిన విద్యుత్ కి బిల్లులు చెల్లించినా ప్రజలపై లక్ష40 వేల కోట్ల రూపాయలు భారం వేయడం సరికాదన్నారు. అలాగే ఆదాని కంపెనీలో తయారుచేసిన స్మార్ట్ విద్యుత్ మీటర్లను బలవంతంగా ప్రజలపై రుద్దడంపై ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం వినియోగిస్తున్న విద్యుత్ మీటర్లు బాగానేఉన్నాయని, అయినప్పటికీ అదాని వ్యాపారాలకు ఏజెంట్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దారుణమని అన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ,ఎస్టీల వారు వినియోగించే విద్యుత్తు 100 యూనిట్ల వరకు ఉచితం అయినప్పటికీ 50 యూనిట్లు దాటితే అక్కడ నుంచి చార్జీలు వేసి బలవంతంగా ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు మా ప్రభుత్వం వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోము అని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఎలాపెంచారని, ప్రజలపై లక్ష40 వేలకోట్ల రూపాయలు భారాన్ని ఎలా మోపుతున్నారని ప్రశ్నించారు. నిరసనగా ప్రజలు విద్యుత్ పాత బిల్లులను దగ్ధం చేసారు. కార్యక్రమంలో నాయకులు జక్కాన రమణ, జక్కాన దేముడు, సత్యనారాయణ, మహేష్, దావాల కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోలిపల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం

విశాలాంధ్ర-రాజాం : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి మారు జాతర సందర్భంగా మంగళవారం అమ్మవారి ఆలయ సమీపాన మహా అన్న ప్రసాదం వితరణ జరిగింది. రాజాం మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు ఈ అన్న ప్రసాదం వితురణ ప్రారంభించారు. సుమారు 6,500 మంది భక్తులు, పరిసర ప్రాంతాల ప్రజలు వచ్చి ఈ అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సంవత్సరం మారు జాతర రోజు ఈ అన్న ప్రసాదం ఏర్పాటు చేయడానికి కారణం ఈ రోజున దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్లే వారికి ఈ అన్న ప్రసాదం స్వీకరించడానికి సౌకర్యంగా ఉంటుందని ఉద్దేశంతో ఈ మారు జాతర రోజున ఈ అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది అని ఆలయ ఈవో బివి.మాధవరావు తెలిపారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొండ్రు జగదీష్ ఆధ్వర్యంలో పొట్నూరు లక్ష్మణరావు, సలాది తులసీదాసు, గంది గోపి, వెంపల లక్ష్మణరావు, మరిపి జగన్ మోహన్ రావు ఈ మహా అన్నదానానికి నిధులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వాకచర్ల కుటుంబ సభ్యులు, నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైనవారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి : సిపిఎం

విశాలాంధ్ర-లక్కవరపుకోట: అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు అన్నారు. మంగళవారం తహసీల్దార్ డిఎంజిఎస్ ప్రసాదరావుకు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రంగరాయ పురం గ్రామంలో 15 కుటుంబాలు చెరువు గర్భంలో పాకలు వేసుకొని నివసిస్తున్నారని వీరికి పక్కా మంజూరు చేయలేదని దీని వలన వారు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు లేకుండా చాలామంది జీవనం సాగిస్తున్నారని ఈ గ్రామంలో ఉపాధి పనులు కల్పించడం లేదు గతం చేసిన పనులకు బిల్లులు నేటి వరకు చెల్లించలేదని అన్ని గ్రామాల్లో ప్రజలు పెంచిన విద్యుత్ బిల్లులు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వీటిని వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వానికి నివేదిస్తామని తహసిల్దార్ డీఎంజీఎస్ ప్రసాద్ రావు అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు టి వెంకటరమణ, పి చంద్రిక, పి రామారావు, రెడ్డి కనక, విజనగిరి ఆదిలక్ష్మి, ఎం విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో పనిచేస్తున్న కార్మికులకు భద్రత కల్పించాలి

చనిపోయిన కొత్తయ్య కుటుంబానికి 50 లక్షలు పరిహారం చెల్లించాలి

పేలుళ్ల అనుమతులు పరిశీలించాలి

సిఐటియ నాయకులు బి.సూర్యనారాయణ

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయంలో కార్మికులకు సరైన భద్రత లేదని సిఐటియు నాయకులు బి. సూర్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విమానాశ్రయం నిర్మాణంలో స్థానికులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కొన్ని వందల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. కానీ ఎవరికీ సరైన భద్రత కల్పించడంలో నిర్మాణ సంస్థ విఫలమైందని అన్నారు. దీనికి ఉదాహరణ సోమవారం జరిగిన సంఘటనేనని తెలిపారు. బ్లాస్టింగ్ సమయంలో సరైన భద్రత చర్యలు తీసుకోకపోవడం వల్లనే రామచంద్ర పేట గ్రామానికి చెందిన బోర కొత్తయ్య రెడ్డి మృతి చెందాడని అన్నారు. దీనికి యాజమాన్యం యొక్క నిర్లక్ష్యమే కారణమని అన్నారు. మృతి చెందిన కొత్తయ్యరెడ్డికి 50 లక్షలు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పని చేయించుకుంటున్న యాజమాన్యం కార్మికులకు అవసరమైన భద్రత సౌకర్యాలు కల్పించకపోవడం వలన కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరక్కుండా చూడాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

ఆసుపత్రిలో ఓఆర్ఎస్ వాటర్

సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హరిబాబు

విశాలాంధ్ర-రాజాం : ఎండల తీవ్రత ఎక్కువైంది. దీంతో రాజాం సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆసుపత్రికి వచ్చే రోగులు, ఇన్పేషెంట్లకు ఇబ్బంది కలగకూడదనే ఆలోచనతో పలు ఉపశమన చర్యలు చేపట్టారు. ఓఆర్ఎస్ వాటర్ ఏర్పాటు, ఓపీ విభాగం వద్ద ఓఆర్ఎస్ కలిపిన నీటి ని ప్రత్యేకంగా 'ఓఆర్ఎస్ కార్నర్' ఏర్పాటు చేయించారు. ప్రతీ రోజూ 20 లీటర్ల ఓఆర్ఎస్ వాటర్ కేన్ ను సిద్ధంగా ఉంచుతున్నారు. ముఖ్యంగా ఓపీ విభాగానికి పలు గ్రామాల నుంచి వందలాది మంది వస్తారు. ఎండలో వచ్చేవారికి వెంటనే ఉపశమనం కలిగేలా ఈ చర్యలు గైకొన్నారు. త్వరలో పేషెంట్లకు కూలింగ్ వాటర్ సౌకర్యం అలాగే, ఇన్పేషెంట్లకు కూలింగ్ వాటర్ సౌకర్యం కల్పించే ఆలోచనతో, ఆసుపత్రిలో ఉన్న 'ఆర్వో ప్లాంట్' నుంచి వచ్చే శుద్ధిజలం ను కూలర్ కు కనెక్ట్ చేయించి, పేషెంట్లకు కూలింగ్ వాటర్ అందించేందుకు చర్యలు గైకొంటున్నట్టు వెల్లడించారు.

ప్రపంచ టీబీ దినోత్సవ అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర-కొత్తవలస : ప్రపంచ టీబీ వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా వియ్యంపేట పీహెచ్సిసి వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు నిమ్మలపాలెం సచివాలయ పరిధిలోగల ఓ.పి.జిందాల్ భారతి విద్యామందిర్లో మంగళవారం పిహెచ్సి సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.వి.ఎస్.ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్ సత్యారావు విద్యార్థులకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, కఫం ద్వారా రక్తపు జీరలు పడటం వంటి లక్షణాలు కనబడితే టీబీ కావచ్చునని తెలిపారు. టీబీ వ్యాధి దగ్గినపుడు, తుమ్మినపుడు గాలి తుంపరులు ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. 2025 చివరి నాటికి టీబీ వ్యాధిని ఎలిమినేట్ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేసారు. సమాజంలో టీబీని అంతం చేయడమే మనందరి బాధ్యత అని తెలిపారు. టీబీ అంతం - మనందరి పంతం, క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం-ఆరోగ్య వంతమైన సమాజాన్ని తయారు చేద్దాం. రెండు వారాలు మించి దగ్గు టీబీ కావచ్చు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏ.ఎన్.ఎమ్ లక్ష్మి, ఆశ వర్కర్ స్వప్న, పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఓ పరిశీలన

విశాలాంధ్ర - రామభద్రపురం : మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మంగళవారము జిల్లా వైద్య శాఖ అధికారి జీవనరాని ఆకస్మికంగా పరిశీలించారు. వైద్యులు సిబ్బంది బయోమెట్రిక్ వేస్తున్నారో లేదో ఆరా తీశారు. రికార్డులు కూడా తనిఖీ చేశారు. రోజు ఏ కేసులు నమోదవుతున్నయో డాక్టర్ దిలీప్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. డాక్టరు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆరోగ్య కేంద్రం మొత్తం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఇళ్ల స్థలాల సమస్య పై పోరాటం ఉధృతం చేస్తాం

సిపిఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు పిలుపునిచ్చారు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : పట్టణంలోని నివాసం ఉన్న చోట జీఓ నెంబర్ 30 ప్రకారం రెగ్యులర్ చెయ్యాలని, ఇళ్లు లేని పేదలకు 2 సెంట్లు భూమి ఇచ్చి 5 లక్షలు మంజూరు చెయ్యాలని, టిడ్కో ఇళ్లు అప్ప చెప్పాలని, కోరుతూ మంగళవారం పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో కోట మూడు లంతర్లు గంటస్తంభం మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి రెడ్డి శంకర్రావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పట్టణాల్లో పేదలకు 2 సెంట్లు భూమి ఇస్తామని చెప్పారని వెంటనే దాన్ని అమలు చేయాలన్నారు. పేదలకు చాలా మంది ఇళ్లు లేక అద్దెలు కట్ట లేక, పెరిగిన నిత్యావసర ధరలతో పాటు అద్దె లు పెరిగి పోతున్నాయని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు మరో వైపు విద్యుత్ బారలు పెరుగుతున్నాయన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి రమణమ్మ మాట్లాడుతూ జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మార్చి 31కి ఇళ్లు పూర్తి కాకపోతే రద్దు చేయాలనీ ఆలోచన విరమించు కోవాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు జగన్ మోహన్ నగర నాయకులు ఆర్. శ్రీనివాసరావు, శాంతమూర్తి, స్థానిక నాయకులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలిపల్లి అమ్మవారి మారు జాతర

విశాలాంధ్ర-రాజాం : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర ఈనెల 9,10,11 తేదీలలో జరిగింది. 18 వ తారీకు మంగళవారం మారుజాతర సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేమకోటి సూర్యనారాయణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు.అమ్మవారి మారు జాతర ఘనంగా జరిగింది. సుమారు 4000 మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ ఈవో బీవి.మాధవరావు భక్తులకు సౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

తహశీల్దార్ కార్యాలయం సబ్ ట్రెజరీ ఆవరణలో ఎన్నికల విధులపై శిక్షణ

విశాలాంధ్ర-బొబ్బిలి : బుధవారం ఉదయం 10 గంటల 30 లకు తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న సబ్ ట్రెజరీ సెల్లార్ లో నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి జే వి ఎస్. రామ్మోహన్ రావు ,సహాయ ఓటర్ల నమోదు అధికారి మరియు తహశీల్దార్ ఎం శ్రీను ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అందరూ బూత్ అధికారుల బూత్ లెవెల్ సిబ్బంది ఎన్నికల సంఘం మరియు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ విజయనగరం అంబేద్కర్ ఆదేశాల ప్రకారం ఫారం 6,7 8 క్లైమ్ ఫారములను ఏ విధంగా క్వాలిటీ డిస్పోర్ట్ చేయవలెనో అదేవిధంగా ప్యూరిఫికేషన్ ఆఫ్ ఎలక్టర్ రోల్ తదితర ఎన్నికల సంబంధిత అంశములపై శిక్షణా తరగతులు నిర్వహిస్తామని విలేకరులకు తెలిపారు.